## విద్యార్థి ప్రేమ్ సాయి కుటుంబీకులకు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య పరామర్శ

**విశాలాంధ్ర-హిందూపురం :** ఇటీవల పుట్టపర్తి కేంద్రం లో సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన సంఘటన గురించి కార్యదర్శి వేమయ్య పురంలో సోమవారం విద్యార్థి ప్రేమ్ సాయి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వేమయ్య మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న ప్రేమ్ సాయి అనే విద్యార్థిపై తోటి విద్యార్థులు దాడి చేయడం వల్ల, ఆ విద్యార్థి మృతి చెందడని, కళాశాల యాజమాన్యం విద్యార్థి గాయాలతో ఉన్నప్పుడు హాస్పిటల్‌కి కూడా తీసుకుపోలేదని, విద్యార్థి తల్లిదం డ్రులకు సమాచారం కూడా ఇవ్వలేదని, చనిపోయిన విద్యార్థి తోటి స్నేహితుల సహాయంతో హిందూపురంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడని, పరిస్థితి విషమించడం తో తల్లిదండ్రులు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారన్నారు. అప్పటికే విద్యార్థి మృతి చెందాడు. కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద్ కుమార్, సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బాబు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, ఉపాధ్యక్షులు సమీముల్లా, కమల్ భాష, సురేష్ లక్ష్మీ నారాయణ ఏఐఎస్ఎఫ్ నాయకులు గోపి, పవన్, భరత్, ఉమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి

**విశాలాంధ్ర బ్యూరో శ్రీ సత్యసాయి** – కనకదాసు జయంతి త్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతపురం నగరంలోని కేటీఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ దక్షిణ భారత రాష్ట్రాల గౌరవ అధ్యక్షులు ముదిగుబ్బకు చెందిన శ్రీ బాసినేని వెంగ మేష్ చౌదరి

నీ ఆహ్వానించి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ గారి చేతులమీదుగా బాసినేని చౌదరిని ఘనంగా సన్మానించారు

## కీర్తనలతో కురుబ కనకదాసు ప్రజల్లో చైతన్యం తెచ్చారు...

### మంత్రి సవిత..

**విశాలాంధ్ర-పెనుకోండ:** తన సంకీర్తనలతో ప్రజలలో చైతన్యం తెచ్చి,బడుగు బలహీన వర్గాల వారికి గుడి ప్రవేశం కల్పించిన మహనీయుడు కురుబ కనకాదాసు అన్నారు. మంత్రి సవిత,పెనుకోండ పట్టణంలో సోమవారం కనకదాసు జయంతి ఘనంగ జరిపారు, మంత్రి సవిత పెట్రోల్ బంక్ వద్ద నుండి తేదేపా శ్రేణులతో కురుబ కులస్తులతో కలిసి పాదయాత్ర చేసుకుంటు కనకదాసు విగ్రహం వద్దకు వచ్చారు. కనకదాసు విగ్రహనికి పూల మాలలు వేసి,ప్రత్యేక పూజ చేసి నివాళులు అర్పించారు, అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కనకదాసు నాడు ఆ మహనీయుడు బడుగు,బలహీన వర్గాల కోసం ఏంతో కష్టపడ్డాడని, ఆలయ ప్రవేశం కోసం తన సంకీర్తనలతో ఉరు,ఉరు,వాడ వాడ ప్రచారం చేసారని, తన సంకీర్తనలతో ప్రజల్లో చైతన్యం తెచ్చిన ఘనత కురుబ కనకదాసుదే నన్నారు, కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగ జీఓ జారీ చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో పట్టణ,మండల కన్వీనర్లు శ్రీరాములు, సిద్దయ్య, రాష్ట్ర వాల్మీకీ కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాధవనాయుడు, మునిమడుగు వెంకటరాముడు, మాజి సర్పంచులు అశ్వర్థప్ప, గుట్టురు నూరి,రాంపురం సర్పంచు శ్రీనివాసులు,మాజి జెడ్పిటిసిలు, రంగేపల్లి వెంకటరమన, నారాయణస్వామి, సోమందేపల్లి కన్వీనర్ సిద్దలింగప్ప, పాల్గోన్నారు...

### రుగ్మతలను పోగొట్టిన మహనీయుడు

**విశాలాంధ్ర-పెనుకొండ :** పెనుకొండ పట్టణంలో సోమవారం కనకదాసు జయంతి సందర్భంగా మాజీ మంత్రి శంకర్ నారాయణ ఆధ్వర్యంలో కురవ కులస్తులు వైసీపీ నాయకులతో కలిసి కనకదాసు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కనకదాసు సమాజంలో ఉన్న రుగ్మతలను తొలగిపోవడానికి మనుషులంతా ఒక్కటేనని తెలియజేపడానికి కీర్తనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పాడ నీ తెలిపారు. సోమందేపల్లి ఎంపీపీ వెంకటరత్నం, సర్పంచులు ఆదినారా యణ, పరమేష్, ఆంజనేయులు, వైస్ ఎంపీపీలో నారాయణ, ఉజ్జినప్ప, ఇతర కుల బాంధవులు పాల్గొన్నారు.

### స్థలాలు మంజూరు చెయ్యాలి

**విశాలాంధ్ర-నల్లమాడ:** పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలను మంజూరు చెయ్యాలంటూ సిపిఐ మండల కార్యదర్శి వెంకట రమణ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, ఆదిలక్ష్మి, పీవీ రమణ ఇంటి స్థలాలు లేని ప్రజలు పాల్గొన్నారు.

## ఆ ఐదు గ్రామాలకు సాగునీరివ్వండి

**విశాలాంధ్ర-ధర్మవరం:** పులివెందుల బ్రాంచి కెనాల్ కు నీరు విడుదల చేయకపోవడం వలన ఐదు గ్రామాల ప్రజలు, రైతులు తీవ్రమైన తాగు,సాగు నీటి సమస్యను ఎదుర్కొంటు న్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అనంతపురం కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి వినతి పత్రాన్ని అందజేశారు. పరిటాల శ్రీరామ్ తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామస్థులతో కలసి కలెక్టర్‌ని కలిసి నీటి సమస్య గురించి వివరించారు. హెచ్చెల్సీ కాలువకు అనుబంధంగా ఉన్న పులివెందుల బ్రాంచి కెనాల్‌కు కొన్ని సంవత్సరాలుగా నీరు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారని, ఎంపీఆర్ డ్యాం సౌత్ కెనాల్ మీదుగా ఉన్న తుంపెర డీప్‌కట్ సమీపంలో పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు ఆఫ్‌టేక్ పాయింట్ ఉందన్నారు. డీప్‌కట్‌లో 6కి.మీ నడిచిన తర్వాత కాలువ నదిలో కలుస్తుందన్నారు. చివరకు పులివెందుల బ్రాంచ్ కెనాల్ కింద ఆయకట్టు వలన ప్రయోజనం ఉంటుందని పీబీసీకి నీరు అందినప్పుడల్లా డీప్‌కట్ ప్రాంత రైతులు బోరుబావుల సాయంతో ఆయకట్టును సాగు చేస్తున్నారన్నారు. కానీ గండికోట – చిత్రావతి లిఫ్ట్ స్కీమ్ ప్రారంభించిన తర్వాత 2018 నుండి హెచ్ఎల్‌సి సిస్టమ్ నుండి పిబిసికి నీటిని పూర్తి సామర్థ్యంతో విడుదల చేయడం లేదన్నారు. ఐడిసి స్కీమ్‌లకు మాత్రమే మైనర్ డిశ్చార్జెస్‌తో నీటిని విడుదల చేస్తున్నారని.. దీని వలన రైతులకు సరిపడా నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిమర్రి మండలం రామాపురం, కునుకుంట్ల, చిలకొండయ్య పల్లి, నార్పల మండలం గుగూడు ముచ్చుకుంటపల్లి గ్రామ రైతుల అవసరా నికి తీర్చడానికి ఎర్త్ వైల్ పిబిసి కెనాల్ నుండి తగినంత ఎక్కువ నీటిని కేటాయించాలని కోరారు. కలెక్టర్ మాట్లా డుతూ ఇరిగేషన్ అధికారుల ద్వారా సమాచారం తీసుకొని ఉన్నత స్థాయిలో చర్చించిన తర్వాత ఐదు గ్రామా లకు నీరు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

**విశాలాంధ్ర-ధర్మవరం:** రాష్ట్ర స్థాయిలో నవంబర్ 2వ తేదీ నుండి నాలుగో తేదీ వరకు పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో జరిగే 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జి ఎఫ్) రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో లో పాల్గొనే అండర్ 14 విభాగంలో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ బాల బాలికల జట్ల నందు బాలికల విభాగంలో.. బి. యశస్విత, అలాగే బాలుర విభాగంలో బి. శశిధర్ కుమార్... బాస్కెట్బాల్ క్రీడాకారులు ఎంపికయ్యారని ధర్మాంభ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. అక్టోబర్ 21వ తేదీన తేదీన అనంతపురం నగరం లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్ నందు వీరు ప్రతిభా చూపి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపిక య్యారు అని తెలిపారు. వీరి ఎంపిక పట్ల అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, హర్షం వ్యక్తం చేశారు .

### లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**విశాలాంధ్ర-ధర్మవరం :** బాలలపై జరిగే లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిడిపిఓ లక్ష్మీ పేర్కొన్నారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి సుదావరలక్ష్మి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ సమితి, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అధితిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో ఏదో ఒక చోట బాలలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని, వాటి పట్ల ప్రతి ఒక్క బాలిక జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. పిల్లల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తు ఉన్నట్లు తెలిస్తే మీ తల్లిదండ్రులకి, పోలీసులకు, 1098కి ఫిర్యాదు చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి రక్షణ అధికారి నాగలక్ష్మ, సీఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప,సూపర్వైజర్లు అరుణ,మనిమాల,లతకిరణ్,హెడ్మాస్టర్ మేరీ,టీచర్లు,ల రమేశ్, శారద, పాఠశాల విద్యార్థినిలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

### ఘనంగా భక్త కనకదాశ జయంతి



**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో శ్రీ భక్త కనకదాస వారి 537వ జయంతి వేడుకలను ఘనంగా కురబ కుల యువకులు, పెద్దలు నిర్వహించుకున్నారు. ఎర్రగుంట సర్కిల్ కురుబ కళ్యాణ మండపం నుండి అత్యధిక సంఖ్యలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. తదుపరి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య, కురుబ కళ్యాణ మండపం అధ్యక్షులు మాలుగుండ్ల మల్లికా ర్జున, కార్యదర్శి కప్పల బలరాముడు, కోశాధికారి బండి ఉజ్జినప్ప, ఉపాధ్యక్షులు కోటి వెంకటేష్ మాట్లాడుతూ కురుబల సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. భక్త కనకధాశ అందరికీ దిశా దశ నిర్దేశం చేశారని అందరూ సంఘటితంగా పోరాడితే మనం ఏదైనా సాధించగల మని తెలిపారు. కార్యక్రమంలో గిరక నారాయణస్వామి, బత్తలపల్లి ఉపసర్పంచ్ కోటి నరేష్, కోటి సురేష్, కౌన్సిలర్ కత్తే పెద్దన్న ,బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు బండి వెంకటేష్, అనిల్, గవ్వల బాబు, అద్ర మహేష్, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రమేష్,బిల్లే యజన్న, బోలుకొండ రాజా, పూజారి నరసిం హులు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య, కార్యదర్శి మల్లా కాలువ సంఖ్యలో పాల్గొన్నారు.

### జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి..

**విశాలాంధ్ర-ధర్మవరం:** జాతీయ నాయకులను అందరూ ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని గ్రంథా లయ అధికారిని సౌభాగ్యవతి అంజలి పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్‌నగర్‌లో గల ప్రధాన గ్రంథాలయ శాఖలో ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహి స్తున్నారు. 5వరోజు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రదీప్ హాజరయ్యారు. చిత్రలేఖన పోటీలకు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ సృజనాత్మక ను వెలికి తీయండి తీసేందుకే చిత్రలేఖనం పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు.గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణ నాయక్, గంగాధర్ పాల్గొన్నారు.

# నివాస స్థలాలు పేదలందరికీ ఇవ్వాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్.

**విశాలాంధ్ర-బ్యూరో శ్రీ సత్యసాయి:** బత్తలపల్లిలో అధికారులు ధనికులతో లాలూచీపడి పేదలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని శ్రీ సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి మీసాల వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం బత్తలపల్లిలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, ధర్మవరం నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి మధు అధ్యక్షతన వేలాది మంది లబ్ధిదారులతో కలిసి సీపీఐ కార్యాలయం నుంచి ప్రదర్శనగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం ముందర నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలతో ఏడుసార్లు ఓట్లు వేయించుకొని మోసం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70 వేల ఇల్లు ఇస్తామని కేవలం 25 వేలు మాత్రమే ఇవ్వడం ఎంతవరకు సబమన్నారు. పేదలపై వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న తెదేపా, భాజపా, జనసేన పార్టీ నాయకులు గతంలో పేదలందరికీ హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంగా ఏర్పడిందని నాడు హామీ ఇచ్చిన విధంగా నేడు వెంటనే ఈ పనులు చేసి చూపాలన్నారు. పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు వెంటనే మంజూరు చేసి పేదలకు నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.

**సూట్ కేసులు మార్చుకుంటున్న అధికారులు** -బత్తలపల్లిలో నిడుమామిడి మఠానికి చెందిన 401సర్వే నంబర్ లో 19-86 ఎకరాల సిపిఐ భూ పోరాట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కానీ అధికారులు గతంలో ఉన్న ప్రభుత్వ పెద్దలతో సూట్ కేసులు మార్చుకొని వారిపై 1-బిలు పేర్లు చేర్చి పేదల కడుపు కొట్టాలని చూశారన్నారు. గతంలో ఉద్యమాలు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా తహసిల్దార్ ను సస్పెండ్ కూడా చేశారన్నారు కానీ ఇప్పటికైనా అధికారుల్లో మార్పు వచ్చి వెంటనే ఆ భూమిలో పేదలకు పట్టాలు పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రికి ఈ సమస్యను తీసుకెళ్లగా వెంటనే కలెక్టర్ తో మాట్లాడి సమస్యకు హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో చేతి వృత్తుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జింకా చలపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుల్లాయప్ప చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్ నారాయణ బత్తలపల్లి మండల కార్యదర్శి మండల వెంకటేష్, ధర్మవరం పట్టణ కార్యదర్శి రవి, భూ పోరాట కమిటీ సభ్యులు సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

### స్థలాలు మంజూరు చెయ్యాలి

**విశాలాంధ్ర-కదిరి:** పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలను మంజూరు చెయ్యాలంటూ ఎర్ర జెండాలతో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు నిరసన చేపట్టారు. సోమవారం తహసిల్దార్ మురళీకృష్ణ కు వినతి పత్రాన్ని అందించిన అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధు నాయక్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు,పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలను ఇచ్చి ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాలలో కేటాయించారని ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు,పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు, ఇంటి నిర్మాణానికి 4లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని కూటమి ప్రభుత్వం మాట నిలపెట్టు కోవాలని కోరారు. చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శ ఎస్ కె.లియా కత్ అలీ,ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధు నాయక్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఆదెప్ప పాల్గొన్నారు.

### ఇల్లు లేని నిరుపేదల కోసం సిపిఐ నిరసన



**విశాలాంధ్ర- సోమందేపల్లి:** సోమంద పల్లి తాహసిల్దార్ కార్యాలయం వద్ద సోమ వారం ఇల్లు లేని నిరుపేదలధర్నా నిర్వహిం చారు. అలాగే ఉప తాసిల్దార్ వ్యక్తిగత అర్జీలు ఇచ్చారు. వ్యకాసం జిల్లా ఉపాధ్య క్షులు సి.బాలస్వామి మాట్లాడుతూ ప్రభు త్వాలు మారిన పేదల సొంతింటి కల నెరవేరలేదని వెంటనే గ్రామీణ ప్రాంతాల వారికి 3 సెంట్లు పట్టణ ప్రాంతాల వారికి రెండు సెంట్లు ఐదు లక్షలు హౌసింగ్ రుణం కల్పించి న్యాయం చేయాలని ఇన్చార్జి. తాసిల్దార్ రెడ్డి శేఖర్‌కి వినతిపత్రం అంద జేశారు కార్యక్రమంలో భూ పోరాట ఇళ్ల స్థలాల సాధన మండల కమిటీ అధ్యక్షురాలు నూర్జహాన్ కార్యదర్శి అంజనమ్మ ఈశ్వరప్ప కవిత ఆంజనేయులు గంగయ్య కేశవ బ్రాహ్మణపల్లి చాకర్లపల్లి పందిపర్తి సోమందపల్లి నిరుపేదలు పాల్గొన్నారు.

### ఇంటి స్థలాలు ఇవ్వాలి

**విశాలాంధ్ర-తలుపుల :** సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కుర్లి సచివాలయం వద్ద ఇల్లు లేని పేదలతో జిల్లా వ్యవసాయ సహాయ కార్యదర్శి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల సిపిఐ కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఎల్వి రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి పేదవాని ఇంటికి గ్రామాలలో ఐదు సెంట్లు ఇవ్వాలని కోరారు. సచివాలయ పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ కు వినతి పత్రం తో పాటు దాదాపు 110 ఇంటి స్థలాలకు అర్జీలు నిరుపేదలు పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ భాస్కర్‌కు అందజేశారు. సిపిఐ కార్యకర్తలు హుస్సేన్ భాష పాల్గొన్నారు.

### అర్హులు అందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలి

**విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు:** అర్హులైన పేదలు అందరికీ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యా లయం ముందు ఆందోళన చేపట్టారు. సిపిఐ నాయకులు ఆంజనేయులు, చలపతి నాయుడు మాట్లాడుతూ... ఉమ్మడి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ పేదలకు మూడు సెంట్లు మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేంతవరకు పేదల పక్షాన పోరాటం చేస్తామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తహసిల్దార్ అనంతవారికి ఓ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుధాకర్, పూల శ్రీనివాసులు, రత్నా భాయి, వెంకటరమణ, నరసింహులు, పార్వతమ్మ పాల్గొన్నారు.

### పేదలకు ఇళ్ల స్థలాలు,పట్టాలు ఇవ్వాలి

**విశాలాంధ్ర-గోరంట్ల:** సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు సోమవారం గోరంట్ల మండలంలోని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లను కట్టించి నిరుపేదలను ఆదుకోవాలని గోరంట్ల మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు 5 సంవత్సరాల నుండి తహసిల్దార్ కార్య లయం చుట్టూ తిరిగి కార్మికులకు పేద ప్రజలకు న్యాయం జరగలేదన్నారు, ఇకనైనా పేదల పక్షాన మండలాధికారులు ఆలోచించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. తహసీల్దార్ మారుతి మాట్లాడుతూ తప్పనిసరిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి లు సురేష్ బాబు, సి వెంకటేష్, వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ, మహేష్, కృష్ణప్ప, వి.బాబు, శంకర, మల్లికార్జున, బిచంద్ర, సి. శ్రీనివాసులు, పురుషోత్తం, కే.శ్రీనివాసులు, శివశంకర్, రామచంద్ర, పాల్గొన్నారు.

### రూ. 5 లక్షలు మంజూరు చేయాలి -సిపిఐ

**విశాలాంధ్ర-తనకల్లు:** పేదలకు ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించారన్నారు. చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదన్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు చౌడప్ప యాదవ్ మండల కన్వీనర్ రెడ్డప్ప రైతు సంఘం కార్యదర్శి ఇక్బాల్ రైతు సంఘం జిల్లా నాయకులు కరీముల్లా సిపిఐ నాయకులు రవి ఆనందు రవి నాయక్ లక్ష్మీదేవి కృష్ణయ్య రమణప్ప రమణమ్మ సరోజమ్మ పాల్గొన్నారు.

### నిరుపేదల కోసం నిరసన



**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ తాహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదల కోసం నిరసన తెలియజేసి తాహసిల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం తాహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు.

### స్థలాలు మంజూరు చెయ్యాలి

**విశాలాంధ్ర-నల్లమాడ:** పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలను మంజూరు చెయ్యాలంటూ సిపిఐ మండల కార్యదర్శి వెంకట రమణ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సోమవారం తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. గ్రామ/వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, ఆదిలక్ష్మి, పీవీ రమణ ఇంటి స్థలాలు లేని ప్రజలు పాల్గొన్నారు.

### పేదలకు ఇంటి స్థలం, రూ. 5 లక్షలివ్వాలి

**విశాలాంధ్ర-తనకల్లు:** పేదలకు ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు చౌడప్ప యాదవ్ మండల కన్వీనర్ రెడ్డప్ప రైతు సంఘం కార్యదర్శి ఇక్బాల్ రైతు సంఘం జిల్లా నాయకులు కరీముల్లా సిపిఐ నాయకులు రవి ఆనందు రవి నాయక్ లక్ష్మీదేవి కృష్ణయ్య రమణప్ప రమణమ్మ సరోజమ్మ గుండమ్మ రామానుజులు పాల్గొన్నారు.

### నిరుపేదలకు న్యాయం చేయండి..

**విశాలాంధ్ర-లేపాక్షి :** సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం అధికారికి అర్జీ ఇచ్చారు. గ్రామ పంచాయితీలో సర్వే నెంబర్ 455/2 నందు ఇల్లు లేని నిరుపేదలు నివాసము టున్నారు. ఆ భూమి ప్రభుత్వ డి పట్టా కాగా అది అన్యాక్రాంతమైనది కావున నిరుపేదలు ఆ స్థలంలో 12 సంవత్సరాలుగా నివాసముంటున్నారు కావున వాటికి ఇంటి పట్టాలు మంజూరు చేయవలెనని కోరారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణ రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్ సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

### అర్హులైన పేదలకి ఇంటి స్థలాలు ఇవ్వాలి

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం గణేష్ కూడలి లోని సిపిఐ పార్టీ కార్యాలయం నుంచిఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయులు ,మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు జయలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు పక్కా పక్కా గృహాలు మంజూరు చేయాలన్నారు .గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2సెంట్లు కేటాయిస్తూ ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు భాష, గంగాద్రి,కుమార్, ఆదినారాయణ, నాగభూషణ, చంద్రకళ, జయమ్మ, లక్ష్మీనరసమ్మ, మారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలి

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** ముదిగుబ్బ మండలంలో నేటి వరకు ఇల్లు లేని నిరుపేద లందరికీ తక్షణమే ప్రభుత్వం స్థలాలు పం పిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ నాయకులు సోమవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు, ఆ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల ఉప తాసిల్దార్ నారాయణ స్వామికి వినతి పత్రం అందజేశారు, గత వైసిపి ప్రభుత్వం లో మండల వ్యాప్తంగా సుమారు 2000 మందికి ఇంటి పట్టాలివ్వగా జనవాసాలకు అనుకూలంగా లేని చోట ఉన్నాయన్నారు. సిపిఐ నాయకులు తిప్పయ్య, గంగిరెడ్డి పల్లి నాయుడు, రాధా కృష్ణ, చిన్నప్ప, మంగళి శీన,కొండయ్య,, పుల్లానాయుడు పాల్గొన్నారు.

### మడకశిర పట్టణంలో..

**విశాలాంధ్ర-మడకశిర :** పట్టణంలోని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్ జి.పవిత్ర సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం వైఎస్ఆర్ సర్కిల్ నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ఇంటి స్థలాలు ఇవ్వాలని నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా డిప్యూటీ తాహసిల్దార్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కన్యాకుమారి,మారుతి, సరస్వతమ్మ,మెట్టబండప్ప, దుర్గమ్మ లక్ష్మీదేవి చంద్రకళ రామాంజీనమ్మ పాల్గొన్నారు.

### న్యాయం చేయండి..

**విశాలాంధ్ర-లేపాక్షి :** సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం అధికారికి అర్జీ ఇవ్వడం జరిగింది.గ్రామపంచాయితీ లో సర్వే నెంబర్ 455/2 స్థలములో 12 సంవత్సరాలుగా నివాసముంటున్నారు కావున వాటికి ఇంటి పట్టాలు మంజూరు చేయవలె నని కోరారు. ఇంటి పట్టాలు ఇచ్చి గృహ నిర్మాణం కూడా చేయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణ రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్ సీనియర్ నాయకుడు నారా యణరెడ్డి గంగాధర్ గుల్జర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పని వేళలను మార్చడం ఆపండి

**విశాలాంధ్ర-నంబులపూలకుంట :** ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన పాఠశాల పనివేళల పెంపు నిర్ణయాన్ని పునః సమీక్షించి, ఉత్తర్వులను రద్దు చేయాలని ఎస్ టియు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాల, హైస్కూల్ ప్లస్ పాఠశాల పని వేళల్లో మార్పు చేస్తూ సాయంత్రం 5 గంటల వరకు పాఠశాల పని వేళలను పొడిగించాలన్న ఉద్దేశంతో పైలట్ ప్రాజెక్టు కింద నెల్లూరు జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో ఈ కొత్త పని వేళలను కొనసాగించాలని నిర్ణయించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పాఠశాలల్లో పలురకాల యాప్‌లు, ఆన్లైన్ పనులు వంటి బోధనేతర పనులు, రెసిడెన్షియల్ శిక్షణతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని, మొదటి దశగా బోధనకు ఆటంకం కలిగిస్తున్న యాప్‌లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల పనివేళల మార్పు అనేది విద్యార్థులు విద్యపై సంసిద్ధత, స్థానిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, తల్లిదండ్రుల అనుమతి పై ఆధారపడి ఉంటుందని, అన్నారు. ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. మురళి, శివయ్య, గోవర్ధన్ రెడ్డి, రహీం,వెంకటరమణారెడ్డి, రామ్మోహన్, లాలు సాబ్, షఫీ, ముషీర్ అహ్మద్, సుదర్శన్ గోపాల్, జ్యోతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

## సచివాలయల వద్ద ఆందోళన

**విశాలాంధ్ర -హిందూపురం:** పట్టణంలోని 11,16,17వ వార్డు కిరికెర సచివా లయం టు నందు సిపిఐ వ్యకాసం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు లేని పేదలు వ్యక్తిగత అర్జీలను అందించారు. సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, అమలు చేయాలన్నారు. అర్జీలను సచివాలయాల కార్యదర్శులకు అందించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు బాబు, చలపతి, మారుతి రెడ్డి జబీవుల్ల, సమీవుల్లా, కమల్ భాష పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 19, నవంబర్ 2024


## విద్యార్థి ప్రేమ్ సాయి కుటుంబీకులకు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య పరామర్శ

**విశాలాంధ్ర-హిందూపురం :** ఇటీవల పుట్టపర్తి కేంద్రం లో సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన సంఘటన గురించి కార్యదర్శి వేమయ్య పురంలో సోమవారం విద్యార్థి ప్రేమ్ సాయి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వేమయ్య మాట్లాడుతూ కళాశాలలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న ప్రేమ్ సాయి అనే విద్యార్థిపై తోటి విద్యార్థులు దాడి చేయడం వల్ల, ఆ విద్యార్థి మృతి చెందడని, కళాశాల యాజమాన్యం విద్యార్థి గాయాలతో ఉన్నప్పుడు హాస్పిటల్‌కి కూడా తీసుకుపోలేదని, విద్యార్థి తల్లిదం డ్రులకు సమాచారం కూడా ఇవ్వలేదని, చనిపోయిన విద్యార్థి తోటి స్నేహితుల సహాయంతో హిందూపురంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడని, పరిస్థితి విషమించడం తో తల్లిదండ్రులు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారన్నారు. అప్పటికే విద్యార్థి మృతి చెందాడు. కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద్ కుమార్, సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బాబు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, ఉపాధ్యక్షులు సమీముల్లా, కమల్ భాష, సురేష్ లక్ష్మీ నారాయణ ఏఐఎస్ఎఫ్ నాయకులు గోపి, పవన్, భరత్, ఉమేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి

**విశాలాంధ్ర బ్యూరో శ్రీ సత్యసాయి -** కనకదాసు జయంతి త్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతపురం నగరంలోని కేటీఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ దక్షిణ భారత రాష్ట్రాల గౌరవ అధ్యక్షులు ముదిగుబ్బకు చెందిన శ్రీ బాసినేని వెంగ మేష్ చౌదరి

నీ ఆహ్వానించి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ గారి చేతులమీదుగా బాసినేని చౌదరిని ఘనంగా సన్మానించారు

## కీర్తనలతో కురుబ కనకదాసు ప్రజల్లో చైతన్యం తెచ్చారు...

### మంత్రి సవిత..

**విశాలాంధ్ర-పెనుకోండ:** తన సంకీర్తనలతో ప్రజలలో చైతన్యం తెచ్చి,బడుగు మలహీన వర్గాల వారికి గుడి ప్రవేశం కల్పించిన మహనీయుడు కురుబ కనకాదాసు అన్నారు. మంత్రి సవిత,పెనుకోండ పట్టణంలో సోమవారం కనకదాసు జయంతి ఘనంగ జరిపారు, మంత్రి సవిత పెట్రోల్ బంక్ వద్ద నుండి తేదేపా శ్రేణులతో కురుబ కులస్తులతో కలిసి పాదయాత్ర చేసుకుంటు కనకదాసు విగ్రహం వద్దకు వచ్చారు. కనకదాసు విగ్రహనికి పూల మాలలు వేసీ,ప్రత్యేక పూజ చేసి నివాళులు అర్పించారు, అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కనకదాసు నాడు ఆ మహనీయుడు బడుగు,బలహీన వర్గాల కోసం ఏంతో కష్టపడ్డాడని, ఆలయ ప్రవేశం కోసం తన సంకీర్తనలతో ఉరు,ఉరు,వాడ వాడ ప్రచారం చేసారని, తన సంకీర్తనలతో ప్రజల్లో చైతన్యం తెచ్చిన ఘనత కురుబ కనకదాసుదే నన్నారు, కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగ జీఓ జారీ చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో పట్టణ,మండల కన్వీనర్లు శ్రీరాములు, సిద్దయ్య, రాష్ట్ర వాల్మీకీ కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాధవనాయుడు, మునిమడుగు వెంకటరాముడు, మాజి సర్పంచులు అశ్వర్థప్ప, గుట్టురు సూరి,రాంపురం సర్పంచు శ్రీనివాసులు,మాజి జెడ్పీటిసిలు, రంగేపల్లి వెంకటరమన, నారాయణస్వామి, సోమందేపల్లి కన్వీనర్ సిద్ధలింగప్ప, పాల్గోన్నారు...

### రుగ్మతలను పోగొట్టిన మహనీయుడు

**విశాలాంధ్ర-పెనుకొండ :** పెనుకొండ పట్టణంలో సోమవారం కనకదాసు జయంతి సందర్భంగా మాజీ మంత్రి శంకర్ నారాయణ ఆధ్వర్యంలో కురవ కులస్తులు వైసీపీ నాయకులతో కలిసి కనకదాసు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కనకదాసు సమాజంలో ఉన్న రుగ్మతలను తొలగిపోవడానికి మనుషులంతా ఒక్కటేనని తెలియజేపడానికి కీర్తనల ద్వారా సమాజాన్ని మేల్కొల్పాడ నీ తెలిపారు. సోమందేపల్లి ఎంపీపీ వెంకటరత్నం, సర్పంచులు ఆదినారా యణ, పరమేష్, అంజనేయులు, వైస్ ఎంపీపీలో నారాయణ, ఉజ్జినప్ప, ఇతర కుల బాంధవులు పాల్గొన్నారు.

## స్థలాలు మంజూరు చెయ్యాలి

**విశాలాంధ్ర-నల్లమాడ:** పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలను మంజూరు చెయ్యాలంటూ సిపిఐ మండల కార్యదర్శి వెంకట రమణ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, ఆదిలక్ష్మి, పీవీ రమణ ఇంటి స్థలాలు లేని ప్రజలు పాల్గొన్నారు.

## ఆ ఐదు గ్రామాలకు సాగునీరివ్వండి

**విశాలాంధ్ర-ధర్మవరం:** పులివెందుల బ్రాంచి కెనాల్ కు నీరు విడుదల చేయకపోవడం వలన ఐదు గ్రామాల ప్రజలు, రైతులు తీవ్రమైన తాగు,సాగు నీటి సమస్యను ఎదుర్కొంటు న్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అనంతపురం కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి వినతి పత్రాన్ని అందజేశారు. పరిటాల శ్రీరామ్ తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామస్థులతో కలసి కలెక్టర్‌ని కలిసి నీటి సమస్య గురించి వివరించారు. హెచ్చెల్సీ కాలువకు అనుబంధంగా ఉన్న పులివెందుల బ్రాంచి కెనాల్‌కు కొన్ని సంవత్సరాలుగా నీరు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారని, ఎంపీఆర్ డ్యాం సౌత్ కెనాల్ మీదుగా ఉన్న తుంపెర డీప్‌కట్ సమీపంలో పులివెందుల బ్రాంచ్ కెనాల్‌కు ఆఫ్‌టేక్ పాయింట్ ఉందన్నారు. డీప్‌కట్‌లో 6కి.మీ నడిచిన తర్వాత కాలువ నదిలో కలుస్తుందన్నారు. చివరకు పులివెందుల బ్రాంచ్ కెనాల్ కింద ఆయకట్టు వలన ప్రయోజనం ఉంటుందని పీబీసీకి నీరు అందినప్పుడల్లా డీప్‌కట్ ప్రాంత రైతులు బోరుబావుల సాయంతో ఆయకట్టును సాగు చేస్తున్నారన్నారు. కానీ గండికోట - చిత్రావతి లిఫ్ట్ స్కీమ్ ప్రారంభించిన తర్వాత 2018 నుండి హెచ్ఎల్‌సి సిస్టమ్ నుండి పిబిసికి నీటిని పూర్తి సామర్థ్యంతో విడుదల చేయడం లేదన్నారు. ఐడిసి స్కీమ్‌లకు మాత్రమే మైనర్ డిశ్చార్జెస్‌తో నీటిని విడుదల చేస్తున్నారని.. దీని వలన రైతులకు సరిపడా నీరు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాడిమర్రి మండలం రామాపురం, కునుకుంట్ల, చిలకొండయ్య పల్లి, నార్పల మండలం గుగూడు ముచ్చుకుంటపల్లి గ్రామ రైతుల అవసరా నికి తీర్చడానికి ఎర్త్ వైల్ పిబిసి కెనాల్ నుండి తగినంత ఎక్కువ నీటిని కేటాయించాలని కోరారు. కలెక్టర్ మాట్లా డుతూ ఇరిగేషన్ అధికారుల ద్వారా సమాచారం తీసుకొని ఉన్నత స్థాయిలో చర్చించిన తర్వాత ఐదు గ్రామా లకు నీరు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

**విశాలాంధ్ర-ధర్మవరం:** రాష్ట్ర స్థాయిలో నవంబర్ 2వ తేదీ నుండి నాలుగో తేదీ వరకు పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో జరిగే 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జి ఎఫ్) రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ పోటీల్లో లో పాల్గొనే అండర్ 14 విభాగంలో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ బాల బాలికల జట్ల నందు బాలికల విభాగంలో.. బి. యశస్విత, అలాగే బాలుర విభాగంలో బి. శశిధర్ కుమార్... బాస్కెట్బాల్ క్రీడాకారులు ఎంపికయ్యారని ధర్మాంభ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. అక్టోబర్ 21వ తేదీన తేదీన అనంతపురం నగరం లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్ నందు వీరు ప్రతిభా చూపి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపిక య్యారు అని తెలిపారు. వీరి ఎంపిక పట్ల అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, హర్షం వ్యక్తం చేశారు .

## లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**విశాలాంధ్ర-ధర్మవరం :** బాలలపై జరిగే లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిడిపిఓ లక్ష్మీ పేర్కొన్నారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి సుదావరలక్ష్మి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ సమితి, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో ఏదో ఒక చోట బాలలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని, వాటి పట్ల ప్రతి ఒక్క బాలిక జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. పిల్లల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తు ఉన్నట్లు తెలిస్తే మీ తల్లిదండ్రులకి, పోలీసులకు, 1098కి ఫిర్యాదు చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి రక్షణ అధికారి నాగలక్ష్మ, సీఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప,సూపర్వైజర్లు అరుణ,మనిమాల,లతకిరణ్,హెడ్మాస్టర్ మేరీ,టీచర్ల్స్,ల రమేశ్, శారద, పాఠశాల విద్యార్థినిలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త కనకదాశ జయంతి



**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో శ్రీ భక్త కనకదాస వారి 537వ జయంతి వేడు కలను ఘనంగా కురబ కుల యువకులు, పెద్దలు నిర్వహించుకున్నారు. ఎర్రగుంట సర్కిల్ కురుబ కళ్యాణ మండపం నుండి అత్యధిక సంఖ్యలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. తదుపరి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య, కురుబ కళ్యాణ మండపం అధ్యక్షులు మాలుగుండ్ల మల్లికా ర్జున, కార్యదర్శి కప్పల బలరాముడు, కోశాధికారి బండి ఉజ్జినప్ప, ఉపాధ్యక్షులు కోటి వెంకటేష్ మాట్లాడుతూ కురుబల సమస్యల పరిష్కారానికై ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. భక్త కనకధాశ అందరికీ దిశా దశ నిర్దేశం చేశారని అందరూ సంఘటితంగా పోరాడితే మనం ఏదైనా సాధించగల మని తెలిపారు. కార్యక్రమంలో గిరక నారాయణస్వామి, బత్తలపల్లి ఉపసర్పంచ్ కోటి నరేష్, కోటి సురేష్, కౌన్సిలర్ కత్తే పెద్దన్న ,బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు బండి వెంకటేష్, అనిల్, గవ్వల బాబు, అద్ర మహేష్, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రమేష్,బిల్లే యజన్న, బోలుకొండ రాజా, పూజారి నరసిం హులు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య, కార్యదర్శి మల్లా కాలువ సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి..

**విశాలాంధ్ర-ధర్మవరం:** జాతీయ నాయకులను అందరూ ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని గ్రంథా లయ అధికారిని సౌభాగ్యవతి అంజలి పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్‌నగర్‌లో గల ప్రధాన గ్రంథాలయ శాఖలో ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహి స్తున్నారు. 5వరోజు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రదీప్ హాజరయ్యారు. చిత్రలేఖన పోటీలకు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ సృజనాత్మక ను వెలికి తీయండి తీసేందుకే చిత్రలేఖనం పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు.గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణ నాయక్, గంగాధర్ పాల్గొన్నారు.

# నివాస స్థలాలు పేదలందరికీ ఇవ్వాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్.

**విశాలాంధ్ర-బ్యూరో శ్రీ సత్యసాయి:** బత్తలపల్లిలో అధికారులు ధనికులతో లాలూచీపడి పేదలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని శ్రీ సత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి మీసాల వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం బత్తలపల్లిలో రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, ధర్మవరం నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి మధు అధ్యక్షతన వేలాది మంది లబ్ధిదారులతో కలిసి సీపీఐ కార్యాలయం నుంచి ప్రదర్శనగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయం ముందర నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలతో ఏడుసార్లు ఓట్లు వేయించుకొని మోసం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70 వేల ఇల్లు ఇస్తామని కేవలం 25 వేలు మాత్రమే ఇవ్వడం ఎంతవరకు సబమన్నారు. పేదలపై వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న తెదేపా, భాజపా, జనసేన పార్టీ నాయకులు గతంలో పేదలందరికీ హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంగా ఏర్పడిందని నాడు హామీ ఇచ్చిన విధంగా నేడు వెంటనే ఈ పనులు చేసి చూపాలన్నారు. పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు వెంటనే మంజూరు చేసి పేదలకు నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు.

**సూట్ కేసులు మార్చుకుంటున్న అధికారులు** -బత్తలపల్లిలో నిడుమామిడి మఠానికి చెందిన 401సర్వే నంబర్ లో 19-86 ఎకరాల సిపిఐ భూ పోరాట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కానీ అధికారులు గతంలో ఉన్న ప్రభుత్వ పెద్దలతో సూట్ కేసులు మార్చుకొని వారిపై 1-బిలు పేర్లు చేర్చి పేదల కడుపు కొట్టాలని చూశారన్నారు. గతంలో ఉద్యమాలు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా తహసిల్దార్ ను సస్పెండ్ కూడా చేశారన్నారు కానీ ఇప్పటికైనా అధికారుల్లో మార్పు వచ్చి వెంటనే ఆ భూమిలో పేదలకు పట్టాలు పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రికి ఈ సమస్యను తీసుకెళ్లగా వెంటనే కలెక్టర్ తో మాట్లాడి సమస్యకు హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో చేతి వృత్తుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జింకా చలపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుల్లాయప్ప చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్ నారాయణ బత్తలపల్లి మండల కార్యదర్శి మండల వెంకటేష్, ధర్మవరం పట్టణ కార్యదర్శి రవి, భూ పోరాట కమిటీ సభ్యులు సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## స్థలాలు మంజూరు చెయ్యాలి

**విశాలాంధ్ర-కదిరి:** పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలను మంజూరు చెయ్యాలంటూ ఎర్ర జెండాలతో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు నిరసన చేపట్టారు. సోమవారం తహసిల్దార్ మురళీకృష్ణ కు వినతి పత్రాన్ని అందించిన అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధు నాయక్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు,పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలను ఇచ్చి ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాలలో కేటాయించారని ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు,పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు, ఇంటి నిర్మాణానికి 4లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని కూటమి ప్రభుత్వం మాట నిలపెట్టు కోవాలని కోరారు. చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శ ఎస్ కె.లియా కత్ అలీ,ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధు నాయక్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఆదెప్ప పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదల కోసం సిపిఐ నిరసన

**విశాలాంధ్ర- సోమందేపల్లి:** సోమంద పల్లి తాహసిల్దార్ కార్యాలయం వద్ద సోమ వారం ఇల్లు లేని నిరుపేదలధర్నా నిర్వహిం చారు. అలాగే ఉప తాసిల్దార్ వ్యక్తిగత అర్జీలు ఇచ్చారు. వృకాసం జిల్లా ఉపాధ్య క్షులు సి.బాలస్వామి మాట్లాడుతూ ప్రభు త్వాలు మారిన పేదల సొంతింటి కల నెరవేరలేదని వెంటనే గ్రామీణ ప్రాంతాల వారికి 3 సెంట్లు పట్టణ ప్రాంతాల వారికి రెండు సెంట్లు ఐదు లక్షలు హౌసింగ్ రుణం కల్పించి న్యాయం చేయాలని ఇన్చార్జి. తాసిల్దార్ రెడ్డి శేఖర్‌కి వినతిపత్రం అంద జేశారు కార్యక్రమంలో భూ పోరాట ఇళ్ల స్థలాల సాధన మండల కమిటీ అధ్యక్షురాలు నూర్జహాన్ కార్యదర్శి అంజనమ్మ ఈశ్వరప్ప కవిత ఆంజనేయులు గంగయ్య కేశవ బ్రాహ్మణపల్లి చాకర్లపల్లి పందిపర్తి సోమందపల్లి నిరుపేదలు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలు ఇవ్వాలి

**విశాలాంధ్ర-తలుపుల :** సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కుర్లి సచివాలయం వద్ద ఇల్లు లేని పేదలతో జిల్లా వ్యవసాయ సహాయ కార్యదర్శి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల సిపిఐ కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యులు ఎల్వి రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి పేదవాని ఇంటికి గ్రామాలలో ఐదు సెంట్లు ఇవ్వాలని కోరారు. సచివాలయ పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ కు వినతి పత్రం తో పాటు దాదాపు 110 ఇంటి స్థలాలకు అర్జీలు నిరుపేదలు పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ భాస్కర్‌కు అందజేశారు. సిపిఐ కార్యకర్తలు హుస్సేన్ భాష పాల్గొన్నారు.

## అర్హులు అందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలి

**విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు:** అర్హులైన పేదలు అందరికీ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యా లయం ముందు ఆందోళన చేపట్టారు. సిపిఐ నాయకులు ఆంజనేయులు, చలపతి నాయుడు మాట్లాడుతూ... ఉమ్మడి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ పేదలకు మూడు సెంట్లు మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేంతవరకు పేదల పక్షాన పోరాటం చేస్తామని నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తహసిల్దార్ అనంతచారికి ఓ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుధాకర్, పూల శ్రీనివాసులు, రత్నా భాయి, వెంకటరమణ, నరసింహులు, పార్వతమ్మ పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు,పట్టాలు ఇవ్వాలి

**విశాలాంధ్ర-గోరంట్ల:** సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు సోమవారం గోరంట్ల మండలంలోని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లను కట్టించి నిరుపేదలను ఆదుకోవాలని గోరంట్ల మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు 5 సంవత్సరాల నుండి తహసిల్దార్ కార్య లయం చుట్టూ తిరిగి కార్మికులకు పేద ప్రజలకు న్యాయం జరగలేదన్నారు, ఇకనైనా పేదల పక్షాన మండలాధికారులు ఆలోచించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. తహసీల్దార్ మారుతి మాట్లాడుతూ తప్పనిసరిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి లు సురేష్ బాబు, సి వెంకటేష్, వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ, మహేష్, కృష్ణప్ప, వి.బాబు, శంకర, మల్లికార్జున, బిచంద్ర, సి. శ్రీనివాసులు, పురుషోత్తం, కేశ్రీనివాసులు, శివశంకర్, రామచంద్ర, పాల్గొన్నారు.

## రూ. 5 లక్షలు మంజూరు చేయాలి -సిపిఐ



**విశాలాంధ్ర-తనకల్లు:** పేదలకు ఇంటి స్తలంతో పాటు గృహ నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించారన్నారు. చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదన్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు చౌడప్ప యాదవ్ మండల కన్వీనర్ రెడ్డప్ప రైతు సంఘం కార్యదర్శి ఇక్బాల్ రైతు సంఘం జిల్లా నాయకులు కరీముల్లా సిపిఐ నాయకులు రవి ఆనందు రవి నాయక్ లక్ష్మీదేవి కృష్ణయ్య రమణప్ప రమణమ్మ సరోజమ్మ పాల్గొన్నారు.

## నిరుపేదల కోసం నిరసన

**విశాలాంధ్ర-పెనుకొండ:** పెనుకొండ తాహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదల కోసం నిరసన తెలియజేసి తాహసిల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం తాహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు.

## స్థలాలు మంజూరు చెయ్యాలి

**విశాలాంధ్ర-నల్లమాడ:** పేదలకు గ్రామాలలో 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలను మంజూరు చెయ్యాలంటూ సిపిఐ మండల కార్యదర్శి వెంకట రమణ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సోమవారం తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. గ్రామ/వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, ఆదిలక్ష్మి, పీవీ రమణ ఇంటి స్థలాలు లేని ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి స్థలం, రూ. 5 లక్షలివ్వాలి

**విశాలాంధ్ర-తనకల్లు:** పేదలకు ఇంటి స్తలంతో పాటు గృహ నిర్మాణం కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ నాయకులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు చౌడప్ప యాదవ్ మండల కన్వీనర్ రెడ్డప్ప రైతు సంఘం కార్యదర్శి ఇక్బాల్ రైతు సంఘం జిల్లా నాయకులు కరీముల్లా సిపిఐ నాయకులు రవి ఆనందు రవి నాయక్ లక్ష్మీదేవి కృష్ణయ్య రమణప్ప రమణమ్మ సరోజమ్మ గుండమ్మ రామానుజులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు న్యాయం చేయండి..

**విశాలాంధ్ర-లేపాక్షి :** సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం అధికారికి ఆర్జీ ఇచ్చారు. గ్రామ పంచాయితీలో సర్వే నెంబర్ 455/2 నందు ఇల్లు లేని నిరుపేదలు నివాసముం టున్నారు. ఆ భూమి ప్రభుత్వ డి పట్టా కాగా అది అన్యాక్రాంతమైనది కావున నిరుపేదలు ఆ స్థలంలో 12 సంవత్సరాలుగా నివాసముంటున్నారు కావున వాటికి ఇంటి పట్టాలు మంజూరు చేయవలెనని కోరారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణ రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్ సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకి ఇంటి స్థలాలు ఇవ్వాలి

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం గణేష్ కూడలి లోని సిపిఐ పార్టీ కార్యాలయం నుంచిఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయులు ,మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు జయలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు పక్కా పక్కా గృహాలు మంజూరు చేయాలన్నారు .గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2సెంట్లు కేటాయిస్తూ ప్రతి ఒక్కరికి గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు భాష, గంగాద్రి,కుమార్, ఆదినారాయణ, నాగభూషణ, చంద్రకళ, జయమ్మ, లక్ష్మీనరసమ్మ, మారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలి

**విశాలాంధ్ర-ముదిగుబ్బ:** ముదిగుబ్బ మండలంలో నేటి వరకు ఇల్లు లేని నిరుపేద లందరికీ తక్షణమే ప్రభుత్వం స్థలాలు పం పిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ నాయకులు సోమవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు, ఆ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండల ఉప తాసిల్దార్ నారాయణ స్వామికి వినతి పత్రం అందజేశారు, గత వైసిపి ప్రభుత్వం లో మండల వ్యాప్తంగా సుమారు 2000 మందికి ఇంటి పట్టాలివ్వగా జనవాసాలకు అనుకూలంగా లేని చోట ఉన్నాయన్నారు. సిపిఐ నాయకులు తిప్పయ్య, గంగిరెడ్డి పల్లి నాయుడు, రాధా కృష్ణ, చిన్నప్ప, మంగళి శీన,కొండయ్య,, పుల్లానాయుడు పాల్గొన్నారు.

## మడకశిర పట్టణంలో..

**విశాలాంధ్ర-మడకశిర :** పట్టణంలోని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ తాలూకా కార్యదర్శి ఆర్ జి.పవిత్ర సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం వైఎస్ఆర్ సర్కిల్ నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ఇంటి స్థలాలు ఇవ్వాలని నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా డిప్యూటీ తాహసిల్దార్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కన్యాకుమారి,మారుతి, సరస్వతమ్మ,మెట్టబండప్ప, దుర్గమ్మ లక్ష్మీదేవి చంద్రకళ రామాంజీనమ్మ పాల్గొన్నారు.

## న్యాయం చేయండి..

**విశాలాంధ్ర-లేపాక్షి :** సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం అధికారికి ఆర్జీ ఇవ్వడం జరిగింది.గ్రామపంచాయితీ లో సర్వే నెంబర్ 455/2 స్థలములో 12 సంవ త్సరాలుగా నివాసముంటున్నారు కావున వాటికి ఇంటి పట్టాలు మంజూరు చేయవలె నని కోరారు. ఇంటి పట్టాలు ఇచ్చి గృహ నిర్మాణం కూడా చేయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ సీనియర్ నాయకుడు నారాయణ రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి శివప్ప, సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్ సీనియర్ నాయకుడు నారా యణరెడ్డి గంగాధర్ గుల్జర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పని వేళలను మార్చడం ఆపండి

**విశాలాంధ్ర-నంబులపూలకుంట :** ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన పాఠశాల పనివేళల పెంపు నిర్ణయాన్ని పునః సమీక్షించి, ఉత్తర్వులను రద్దు చేయాలని ఎస్ టియు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాల, హైస్కూల్ ప్లస్ పాఠశాల పని వేళల్లో మార్పు చేస్తూ సాయంత్రం 5 గంటల వరకు పాఠశాల పని వేళలను పొడిగించాలన్న ఉద్దేశంతో పైలట్ ప్రాజెక్టు కింద నెల్లూరు జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో ఈ కొత్త పని వేళలను కొనసాగించాలని నిర్ణయించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పాఠశాలల్లో పలురకాల యాప్‌లు, ఆన్లైన్ పనులు వంటి బోధనేతర పనులు, రెసిడెన్షి యల్ శిక్షణతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని, మొదటి దశగా బోధనకు ఆటంకం కలిగిస్తున్న యాప్‌లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల పనివేళల మార్పు అనేది విద్యార్థులు విద్యపై సంసిద్ధత, స్థానిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, తల్లిదండ్రుల అనుమతి పై ఆధారపడి ఉంటుందని, అన్నారు. ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. మురళి, శివయ్య, గోవర్ధన్ రెడ్డి, రహీం,వెంకటరమణారెడ్డి, రామ్మోహన్, లాలు సాబ్, షఫీ, ముషీర్ అహ్మద్, సుదర్శన్ గోపాల్, జ్యోతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

## సచివాలయల వద్ద ఆందోళన

**విశాలాంధ్ర -హిందూపురం:** పట్టణంలోని 11,16,17వ వార్డు కిరికెర సచివా లయం టు నందు సిపిఐ వృకాసం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు లేని పేదలు వ్యక్తిగత అర్జీలను అందించారు. సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, అమలు చేయాలన్నారు. అర్జీలను సచివాలయాల కార్యదర్శులకు అందించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు బాబు, చలపతి, మారుతి రెడ్డి జబీవుల్ల, సమీవుల్లా, కమల్ భాష పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 19, నవంబర్ 2024

# అంగరంగ వైభవంగా వేణుగోపాలుడి రథోత్సవం

**సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు ప్రారంభం**
**రథాన్ని లాగి జయంతి వేడుకలను ప్రారంభించిన సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, జిల్లా ఎస్పీ రత్నా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** భగవాన్ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు వేణుగోపాల స్వామి రథోత్సవంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయం నుంచి రథాన్ని గోపురం వరకు లాగి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా ఎస్పీ రత్నా ఈ వేడుకలను ప్రారంభించారు.రథముపై వేణుగోపాలుడు పల్లకిపై సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులు పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కమనీయమైన దృశ్యాన్ని తిలకించడానికి దేశ విదేశీ భక్తులు అధిక సంఖ్యలో పుట్టపర్తికి విచ్చేశారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. తప్పట్ల తాళాలు మంగళ వాయిద్యాలు కోలాటాలు, భజంత్రీల మధ్య ఉత్సవం కొనసాగింది. సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా భక్తులను కట్టుకున్నాయి.ఎస్పి రత్న స్వయంగా వేడుకల్లో పాల్గొని భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పుట్టపర్తి డిఎస్పీ విజయకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చేపట్టారు. భక్తుల రద్దీనీ దృష్టిలో ఉంచుకోని పట్టణంలో ట్రాఫిక్ సైతం మళ్ళించారు. ఈ వేడుకల్లో పుట్టపర్తి సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు,పుట్టపర్తి నగర పురప్రజలు ,భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని ప్రజలందరూ కూడా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించినప్పుడే ప్రమాదాలు జరగవు అని ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరాముడు తెలిపారు.ఈ సందర్భంగా పలు ట్రాఫిక్ నియమ నిబంధనలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమైన కూడలిలలో ద్విచక్ర, కార్లు ఇతరత్రా వాహనాలు నిలపరాదని, అలా నిలిపితే ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలపై తీసుకోవలసిన జాగ్రత్తలను పట్టణంలోని ఆటో డ్రైవర్లకు వ్యాన్ డ్రైవర్లకు తగిన సూచనలు ఇస్తూ అవగాహనలు కూడా కల్పించడం జరుగుతోందని తెలిపారు. కావున ప్రజలందరూ కూడా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి, ప్రమాదాలు లేకుండా పట్టణ రహితగా తీర్చిదిద్దేందుకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

## ప్రత్యేక అలంకరణలో త్రిలింగేశ్వర ఆలయం

**విశాలాంధ్ర-ధర్మవరం:** పట్టణంలోని బసవన్న కట్ట వీధిలో గల పురాతన త్రిలింగేశ్వరుని ఆలయంలో కార్తీకమాసమును పురస్కరించుకొని సోమవారం అర్చకులు రాఘవ శర్మ శివలింగానికి ప్రత్యేక అలంకరణ చేసి, అభిషేకాలు, ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. గణపతి, గంగా, మహాన్యాస పూజలు నిర్వహించి, రుద్రాభిషేకమును నిర్వహించారు. సాయంత్రం వేళలో ప్రాకారోత్సవము, ఉంజల సేవ తదితర కార్యక్రమాలను వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుము నిర్వహించారు. తదుపరి పెద్ద సంఖ్యలో మహిళలు దీపాలు వెలిగించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## క్రమశిక్షణతో విద్య ఎంతో ముఖ్యం

**విశాలాంధ్ర-ధర్మవరం:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసన ఎంతో ముఖ్యమని ఎంఈఓలు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం పురస్కరించుకొని పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యాభ్యాసం ద్వారా విజ్ఞానాన్ని సంపాదించి, విద్యార్థులందరూ కూడా తమ తమ లక్ష్యాలను సాధించుకునేలా కృషి చేయాలన్నారు. మీ కలల కోసం ప్రయత్నిస్తే, విజయం మీదే అవుతుందని తెలిపారు.

## ఘనంగా భక్త కనకదాస జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-రాప్తాడు:** దైవ చింతనలతో గొప్ప కావ్యాలను రచించిన తత్వవేత్త భక్త కనకదాస అని కురుబ కుల బాంధవులు అన్నారు. భక్త కనకదాస జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున సోమవారం రాప్తాడులో ఆయన విగ్రహానికి కురుబలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రామాంజినేయులు, ఆర్ఐ కరుణాకర్ కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చిత్రలేఖనం వక్తృత్వ పోటీలతో ఏకాగ్రత సాధ్యం

**విశాలాంధ్ర-రాప్తాడు:** చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలతో విద్యార్థుల్లో ఏకాగ్రత సాధ్యమని హెచ్ఎం సాంబశివుడు తెలిపారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా లైబ్రేరియన్ వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాప్తాడు హై స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, క్రీడా పోటీలు నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వివిధ రకాల పోటీల్లో పాల్గొనడం వల్ల నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు. ఉపాధ్యాయులు పి.రామాంజినేయులు, శ్రీహరి, బి.సాయిప్రసాద్, పి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీసియూలో యువ మంథన్ విద్యార్థి మోడల్ పార్లమెంట్

**విశాలాంధ్ర-అనంతపురం :** ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో యువ మంథన్ విద్యార్థి మోడల్ పార్లమెంట్ యూజీసీ యువ మంథన్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాయంలో యూత్ పార్లమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య పోషకులుగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ.కోరి వ్యవహరించగా,డీన్ ఆచార్య సి.షీలారెడ్డి కార్యక్రమ పోషకులుగా వ్యవహరించారు. విద్యార్థి సంక్షేమ శాఖ డీన్ ఆచార్య జి. రామ్ రెడ్డి అతిథిగా పాల్గొన్నారు. వివిధ విభాగాలకు చెందిన 50 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు.డాక్టర్ బ్రజ రాజ్ మిశ్రా, డాక్టర్ సందీప్‌ల నిర్వహణలో విజయవంతంగా నిర్వహించారు.

## చేనేత కుటుంబానికి ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-యాడికి:** ఏపీ స్టేట్ ఖాదీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలోని చేనేత కుటుంబానికి చెందిన గుండా నాగరాజు కుటుంబం అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ సంస్థల సమాఖ్య సెక్రటరీ గుండా నారాయణస్వామి తమ ఫెడరేషన్ ప్రెసిడెంట్ ఈ. రఘునాథ్ ,కమిటీ సభ్యుల సహకారంతో కెవిఐసి విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ మూర్తి చే తుల మీదుగా చేనేత కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఖాదీ సంస్థ సెక్రటరీలు లింగం చంద్రశేఖర్, మురళి, గుండా ఓబులేష్, చింతా తిరుమలేష్, కుండా లక్ష్మీనారాయణ, గుద్దిటి రామప్ప, గుద్దిటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలపై వ్యాసరచన పోటీలు

**విశాలాంధ్ర - నార్పల :** 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నార్పలలోని ప్రాథమిక పాఠశాల పిల్లలకు సోమవారం గ్రంథాలయ అధికారి జీవన ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు,పరుగు పందెం పోటీలు నిర్వహించారు.గ్రంథాలయాల ఉపయోగాలు అనే అంశంపై విద్యార్థులకు పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, గ్రంథాలయ పాఠకులు కే ఎల్ ఎన్ ప్రసాద్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక సీజ్

**విశాలాంధ్ర-డి. హీరేహాళ్:** మండలంంలోని కళ్యం గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు రెవెన్యూ, మైన్స్, పోలీస్ డిపార్ట్మెంట్ వారి సమక్షంలో అక్రమంగా నిల్వ ఉంచిన 14ఇసుక కుప్పలను సుమారు 42 క్యూబిక్ మీటర్ల ఇసుకను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఇందులో మైన్స్ అండ్ జియాలజీ డిపార్ట్మెంట్ కు చెందిన సుప్రజా, రాయల్టి ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ అధికారులు, వీఆర్వో రఘు, ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**విశాలాంధ్ర-గుడిబండ:** మండలంలోని దేవరహట్టి సచివాలయాన్ని ఎంపీడీవో గంగాధర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని అధికారులు గ్రామస్థాయిలో ఉండి ప్రజా సమస్యల పరిష్కరించాలని సూచించారు. అనంతరం కార్యాలయంలోని రిజిస్టర్ రికార్డ్స్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెన్నెల,వెల్ఫేర్ అసిస్టెంట్ ఓంకార్ పాల్గొన్నారు.

## ఏసీ రిపేరు అండ్ మెయింటెనెన్స్ పై శిక్షణా తరగతులు

**విశాలాంధ్ర-యాడికి:** మండల కేంద్రంలోని విశాలాక్షి ఖాదీ సిల్క్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో ఏసీ రిపేరు అండ్ మెయింటెనెన్స్ శిక్షణా తరగతులు స్టార్ పారడైజ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కె.వి.ఐ.సి విజయవాడ వారి సహకారంతో విశాలాక్షి ఖాదీ సిల్క్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఆఫీస్ కె వి ఐ సి విజయవాడ ఆర్ ఎల్ ఎన్ మూర్తి, ఎస్బిఐ మేనేజర్ నవీన్ కుమార్, కెనరా బ్యాంక్ మేనేజర్ మధుసూదన్ నాయుడు, ఐడిఎఫ్సి బ్యాంక్ మేనేజర్ కృష్ణారెడ్డి, స్టార్ పారడైజ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సంజీవ నాయుడు విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ ఎల్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ఈ నెల 18 నుండి డిసెంబర్ 02 వ తేదీ వరకు నిర్వహించడం ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతుందని, ఇందులో శిక్షణ పొందిన వారికి కె వి ఐ సి విజయవాడ వారి నుండి ధ్రువపత్రం, టూల్ కిట్ అందజేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-గోరంట్ల:** భగవంతుని సైతం మెప్పించిన భక్తుడు, వాగ్గేయకారుడు, కురుబల ఆరాధ్య దైవమైన శ్రీ మహా భక్త కనకదాసు 537వ జయంతి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గా ప్రకటించింది.అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో అనంతపురంలో, జిల్లా , మండల, గ్రామ స్థాయిల్లోనూ ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకొనుచున్నారు. కనకదాస జయంతి వేడుకల సందర్భంగా గోరంట్ల మండల కురుబ కుల సోదరులు గోరంట్ల ఎ హిందూపురం ప్రధాన రహదారి తాసిల్దార్ కార్యాలయానికి పోవు దారిలో ఉన్నమహా భక్తాగ్రేసరుడైన శ్రీ మహా భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి , నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో దేవానంద, సత్య నారాయణ, వెంకటేష్, మనం రిపోర్టర్ కిష్టప్ప, గాలి నారాయణ స్వామి, శ్రీనివాసులు, మల్లి కార్జున, శ్రీనివాసులు, రాఘవేంద్ర, సురేష్, బి కే పార్థ, రాంమోహన్, సురేష్, మోహన, బెల్లం నాగరాజు, తదితర కురుబ సోదరులు పాల్గొన్నారు.

## కోడిపందేల దారులు అరెస్ట్

**విశాలాంధ్ర-కూడేరు:**మండల పరిధిలోని కూడేరు,సింగంపల్లిగ్రామాల మధ్యలో ఉన్న రామదుర్గం ఆంజనేయ స్వామి సమీపంలోని సింగంపల్లి గుట్టలో కోడి పందాలు,జూదరులును,సోమవారం. తెల్లవారుజామున కోడి పందాలు ఆడుతున్నారని రాబడిన సమాచార ప్రకారం సిఐ శివరాముడు, తమ సిబ్బందితో కలిసి, అటవీ ప్రాంతంలో కోడి పందాలు ఆడుతున్న సమాచార స్థలం పక్కగా తెలిసి రావడంతో పోలీసులు చాకచక్యంగా వారివెంటపడి తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు.సమాచారంతః సందర్భంగా సిఐ శివ రాముడు మాట్లాడుతూ రామదుర్గం ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో మాకు అందిన సమాచారం మేరకు వారిని అటాక్ చేసి అందులో ఏడుగురు కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందని, కోడిపందాలు ఆడుతున్న గ్రామాల వారు, సింగంపల్లి, కూడేరు, అనంతపురం, అరవకూరు, కరుట్లపల్లి, పలు గ్రామాలకు సంబంధించిన వ్యక్తులు ఉన్నట్లు సిఐ తెలిపారు, వారి ద్వారా 14 ద్విచక్ర వాహనాలు 6 సెల్ ఫోన్లు 10,500 రూ నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు, మాకు పట్టుపట్టిన ఏడు మందిపై కేసు నమోదు చేసి మిగతా వారికోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలో వారిని అదుపులోకి తీసుకొని వారిపై కూడా కేసు నమోదు చేస్తామని విలేకరుల సమావేశంలో తెలిపారు.

## నూతన వధూవరులకు ఆశీస్సులు

**విశాలాంధ్ర-అనంతపురం రూరల్:** అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున కుమార్తె మౌనిక వివాహం గత వారంలో జరగగా సోమవారం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆశీర్వదించారు. అదేవిధంగా అదే గ్రామ టిడిపి నాయకుడు అవిలిగొండ రామచంద్ర నూతన గృహప్రవేశ కార్యక్రమం గత వారంలో జరగగా సోమవారం వారి నివాసానికి వెళ్లి వారి అతిథ్యాన్ని స్వీకరించారు.

## గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

**విశాలాంధ్ర-ఉరవకొండ:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖనం మొదలగు అంశాలలో పోటీలు నిర్వహించినట్లు ఉరవకొండ గ్రంథాలయ అధికారి ప్రతాప్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో పోటీ తత్వం మొదలైన అంశాలు అభివృద్ధి చేయు నిమిత్తం ఈ పోటీలో నిర్వహించినట్టు తెలిపారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా నవంబర్ 20వ తేదీ బహుమతులు ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## అధిక లోడు వాహనాలు పట్టివేత

**విశాలాంధ్ర-తాడిపత్రి:** అధికలోడుతో వెళ్తున్న బండల ట్రాక్టర్లను పట్టుకుని జరిమానా విధించినట్లు సోమవారం రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగ్గ టు తాడిపత్రి రోడ్ నందు వెహికల్ చెకింగ్ నిర్వహించి,తొమ్మిది బండల లోడ్లతో వెళుతున్న ట్రాక్టర్స్ ని పోలీస్ స్టేషన్ కి తరలించామన్నారు. డ్రైవర్ లైసెన్సు, ట్రాక్టర్ రికార్డులను పరిశీలించి డ్రైవర్స్ కి లైసెన్స్ లేనందుకు, ఓవర్ స్పీడ్ తో వెళుతున్నందుకు, అధిక లోడుతో వెళుతున్నందుకు 15,315/- రూపాయలు జరిమానా విధించడమైనది. అలాగే డ్రైవర్స్కి,ఓనర్స్కి మోటారు వాహనాల చట్టంపై అవగాహన కల్పించామన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు

**విశాలాంధ్ర-డీ.హీరేహాల్:**మండలంనందు గ్రంథాలయం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారిని హెచ్ .ఉషారాణి మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ విద్యార్థులకు క్విజ్ మరియు డ్రాయింగ్ పోటీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ ఉపాధ్యాయులైన సౌజన్య, వాణి, శోభా, మహాలక్ష్మి, రోజా తదిరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాస జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బొమ్మనహాళ్ తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మునివేలు ఆధ్వర్యంలో సోమవారం నకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా భక్త కనకదాసు జయంతి వేడుకలు జరుపుకున్నారు. అలాగే మండలంలోని గోవిందవాడ, శ్రీధరఘట్ట గ్రామాల్లో కనకదాస జయంతి వేడుకలను కురుబ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్ హనుమంతప్ప, కానిస్టేబుల్ రుద్ర ,మండల కురువ సంఘ అధ్యక్షులు నాగరాజు, కురుబ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు చోట్ల నిర్వహించిన గ్రీవెన్స్ అయోమయంలో అర్జీదారులు..

**విశాలాంధ్ర-కూడేరు:** కూడేరు మండలంలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ నిబంధనలకు విరుద్ధంగా కూడేరులో రెండు చోట్ల ఏర్పాటు చేశారు. సాధారణంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ సెల్ తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసి మండల స్థాయి అధికారులు అందరూ అక్కడే ఉండేవారు. ఈ సోమవారం గ్రీవెన్స్ సెల్ తహసిల్దార్ కార్యాలయం తోపాటు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. దీంతో అధికారులు అక్కడ కొంత మంది, ఇక్కడ కొంత మంది ఉండటంతో ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. నిబంధనల ప్రకారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాసిల్దార్ కార్యాలయంలోనే జరగాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారని, మండల స్థాయి అధికారులు అందరికీ వచ్చే సోమవారం తాహసిల్దార్ కార్యాలయానికి హాజరుకావాలని నోటీసులు జారీ చేసినట్లు ఇంచార్జ్ తాసిల్దార్ మహబూబ్ బాషా తెలిపారు.

## ఘనంగా కనకదాసు 537వ జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-ఆత్మకూరు:** ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయం లో సోమవారం భక్త కనకదాసు 537వ జయంతి వేడుకలు జరుపుకొన్నారు. కనకదాసు చిత్రపటానికి పూలహారం వేసి ఆధ్యాత్మిక రంగానికి అయన చేసిన సేవలను కొనియాడారు. సమాజంలో ఆనాటి కట్టుబాట్ల కారణంగా శ్రీకృష్ణ దేవాలయంలో అర్చకులు ఆలయంలోకి రాకుండా అడ్డుకున్నారని, ఆవేదనను గమనించిన శ్రీకృష్ణుడు కనకదాసుకి దర్శన భాగ్యం కలిగించి సంతృప్తి పరిచాడు అని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లక్ష్మీనరసింహులు, డీటీ బాలమ్మ,, ఎంపీపీ మాజీ వైస్ ఎంపీపీప్రతాప్, శశాంక్ బాబు, గోపి, అశోక్, తిక్కస్వామి, ఆదేప్ప ఆదేమ్మ, ఎంపీడీఓ, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

**విశాలాంధ్ర - జేఎన్టీయూఏ:** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో సోమవారం పరిపాలన భవనంలో కనకదాసు జయంతి వేడుకలను తొలిసారి ఘనంగా నిర్వహించారు. కనకదాసు చిత్రపటానికి ఇన్చార్జి వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఎస్ కృష్ణయ్య, ఓ ఎస్ డి ఆచార దేవన్న, పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కనకదాసు రచయిత, కవి, సంఘ సంస్కర్త సమాజ అభ్యున్నతకు కృషి చేసిన మహానేయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. మాజీ జేఎన్టీయూ బోధ నేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండి నాగభూషణం మాట్లాడుతూ కనకదాసు జయంతోత్సవ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కుతుందని , ప్రజల మన్నులను పొందిన ప్రభుత్వం అన్నారు. కనకదాసు కవి , తత్వవేత్త , సంగీతంతో ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచారన్నారు.

## కనకదాసు జీవితం నేటి యువతకు ఆదర్శం

**విశాలాంధ్ర-ఉరవకొండ :** భక్త కనకదాసు జీవితం నేటి యువతకు ఆదర్శమని వజ్ర కరూర్ మండలం చాబాల గ్రామ సర్పంచ్ మళ్లేల.జగదీష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో కనకదాసు జయంతి వేడుకలు నిర్వహించారు. కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భక్త కనకదాసు సామాజిక అసమానతలు వైశ్యామ్యాలు లేకుండా సమ సమాజంలో మనుషులంతా సమానమనిచెప్పిన మహనీయుడని కొనియాడారు. పంచాయతీ కార్యదర్శి చంద్రకళ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు కొత్త చెరువులోనే గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్కృతపు, క్విజ్ ,పోటీలను సోమవారం నిర్వహించినట్టు గ్రంథాలయ అధికారి వెంకటరమణ తెలిపారు. ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు వారోత్సవాల ముగింపు రోజు బహుమతులను ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు. గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివయ్య చౌదరి, నాగరత్నమ్మ, అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్షద్వీపోత్సవం

**విశాలాంధ్ర-రొళ్ల:** మండల పరిధిలోని సుప్రసిద్ధ పురాతన చారిత్రక ఆధ్యాత్మిక మహాక్షేత్రమైన రత్నగిరిలోని కాళికాంభ కమటేశ్వర స్వామి వార్ల ఆలయంలో కార్తిక మాసం పురస్కరించుకొని సోమవారం ఉదయాన్నే అమ్మవారిని అభిషేకం,పంచామృతం నిర్వహించి ప్రత్యేక పూలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు అనంతరం నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా లక్షదీపోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు కాళికాంబ అమ్మవారిని అష్టాదశభుజలు దేవి రూపంలో ప్రత్యేకంగా అలంకరిచారు చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు రాత్రి 7 గంటల తర్వాత లక్ష దీపాన్ని వెలిగించారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

**విశాలాంధ్ర-గోరంట్ల:** రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గోరంట్ల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్ ని గోరంట్ల మండల వాల్మీకి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, రామాంజనేయులు, రామకృష్ణ,కృష్టప్ప,శంకర్, నరసింహులు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్మృతివనానికి విరాళం

**విశాలాంధ్ర-అమరాపురం:** మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మృతి వనం నందు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు పనులకు కెంకెర గ్రామానికి చెందిన భరత్ రెడ్డి రూ.5వేల రూపాయలు సోమవారం విరాళం ప్రకటించి కమిటీ సభ్యులకు అందించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతలు విగ్రహ ఏర్పాటుకు ముందుకు రావాలని వారు కోరారు. భరత్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతి వనానికి తన వంతు సహాయంగా విరాళం అందించడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు ఇంకా ఎక్కువ సంఖ్యలో నిధులు సేకరించి అంబేద్కర్ స్మృతి వనం అందంగా ముస్తాబు చేసి రాబోవు కాలంలో అంబేద్కర్ ఆశయ సాధనాలను ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు.భరత్ రెడ్డి అందించిన విరాళానికి అంబేద్కర్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణప్ప, కెంచప్ప, అమరాపురం మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప,గుడిబండ దళిత నాయకుడు ఎల్కే నరసింహప్ప, ఎస్ హనుమంతరాయ, రామచంద్రప్ప, కెంకెర సిద్దేశ్వర, జవిద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అహుడా ఛైర్మన్ కలిసిన జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి

**విశాలాంధ్ర - హిందూపురం :** అహుడా చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన టిసి. వరుణ్ ను, సోమవారం రెడ్డి జేఏసీ. అధ్యక్షులు సడ్లపల్లి జి. వెంకటేష్ రెడ్డి అనంతపురంలోని తన ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓపెన్ స్కూల్ తత్కాల్ అడ్మిషన్ చేసుకోండి

**విశాలాంధ్ర-కొత్తచెరువు:** సార్వత్రిక విద్యాపీఠం 2024 -25 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ స్కూల్ ప్రవేశం కొరకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 26వ తేదీ లోపు తత్కాల్‌లో అడ్మిషన్ చేసుకోవాలని సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి జి కిష్టప్ప తెలిపారు. 14 సంవత్సరాలు పైబడిన అర్హులైన అభ్యర్థులు ఓపెన్ స్కూల్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర-పుట్టపర్తి :** సత్య సాయి బాబా 99వ జయంతి వేడుకలలో భాగంగా ప్రశాంతి నిలయంలో సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ఈ వైద్య శిబిరాన్ని సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ రావు గ్లోబల్ మెడికల్ కౌన్సిల్ ఇంచార్జ్ సాయి కృష్ణ సత్య సాయి ఏపీ మెడికల్ ఇంచార్జులు మాట్లాడుతూ సత్య సాయి బాబా జయంతి వేడుకలకు 18 నుంచి 25 వరకు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో మొత్తం 60 మంది వైద్యులు పాల్గొంటారని 30 మంది విదేశీయులు 30 మంది స్వదేశీయులు వైద్యులు ఉంటారన్నారు.యూరాలజీ న్యూరాలజీ తప్ప మిగిలిన అన్ని జబ్బులకు వైద్య చికిత్సలు అందించి ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో ప్రతిరోజు 60 మంది సేవాదళ్ సభ్యులు 20 మంది వాలంటీర్లు పాల్గొంటారని ప్రతిరోజు ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వృద్ధులకు చేతి కర్రలు కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు .మొదటిరోజు దాదాపు 500 మంది వరకు వైద్య సేవలు పొందారన్నారు.ఈ అవకాశాన్ని పుట్టపర్తి పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జుఅక్షయ్ జైన్, గీత కామత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిని జాగృతం చేసిన ఆదర్శ మూర్తి భక్త కనక దాసు

**విశాలాంధ్ర - బుక్కపట్నం :** తత్వవేత్త, కవి, సంగీత కారుడు, స్వరకర్త అయినభక్త కనక దాసు తన జాతినే కాకుండా సమాజాన్ని మెప్పించిన ఆదర్శమూర్తి అని పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీర్ల అసోసియేషన్ ఉమ్మడి అనంతపురం జిల్లా గౌరవాధ్యక్షుడు, రిటైర్డ్ డీఈఈ రాచంరెడ్డి భాస్కర్ రెడ్డి కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి కనకదాసు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ తత్వవేత్త, కవి, సంగీతకారుడు, స్వరకర్త అయిన కనకదాసు కర్ణాటక సంగీతం కోసం ఎనలేని సేవ చేశారన్నారు. చిన్న వయసులోనే నరసింహ స్తోత్రం, రామ ధ్యాన మంత్రం, మోహన తరంగిని అనే కవిత్వాలను రచించి,ఎన్నో కీర్తనలను రచించి ఆలపించారన్నారు. కీర్తనలు రచిస్తూ.. వేదంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడిగా ఆయన పేరు గడించారన్నారు. కనకదాసు భక్తి సమాజంలో ప్రసిద్ధి గాంచిందని.. భక్త కనకదాసు చరితాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

**విశాలాంధ్ర-గోరంట్ల:** రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గోరంట్ల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్ ని గోరంట్ల మండల వాల్మీకి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, రామాంజనేయులు, రామకృష్ణ,కృష్టప్ప,శంకర్, నరసింహులు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటల పంటకోత ప్రయోగాలు

**విశాలాంధ్ర-కూడేరు:** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీ పరదిలో,కరుట్ల పల్లి గ్రామం యందు మంజునాథ రైతు వరి పంట పొలం, నందురకం, బిపిటి 5204 రకం వరి పంటను వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం సోమవారం చేపట్టారు,ఈ ప్రయోగంలో 5ఐ5 విస్తీర్ణంలో 12 కేజీల 5 గ్రాములుదిగుబడి వచ్చింది, అనగా ఎకరానికి 19 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఖరీఫ్ లో ఎక్కువగా తుఫాన్ల వల్లా వర్షాలు, చీడపీడల వల్లా 40 క్వింటాళ్ల పైదిగుబడి రావాల్సివుండగా 21 క్వింటాళ్ల తక్కువ దిగుబడి వచ్చినట్లు అధికారులుతెలియజేశారు. మండల వ్యవ సాయ ఆధికారి విజయకుమార్, ఏ ఎస్ ఓ ఆశ, వి ఏ ఏ రాజకుమార్, ఇన్సూరెన్స్ అధికారులుభాషా,వ్యవసాయ సిబ్బంది గ్రామరైతులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో ధూమపానం సేవించరాదు

**విశాలాంధ్ర-శింగనమల:** అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శింగనమల మండల కేంద్రంలో బహిరంగ ప్రదేశాలలో దూమ పాణం, మధ్య పాణం సేవించ రాదని,బహిరంగ ప్రదేశాలలో మరియు ఇంటి ముందర విచ్చలవిడిగా చెత్త చెదారం,మురుగు నీటిని పారావేయరాదని,బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జన చేయరాదని, ముఖ్యంగా శింగనమల గ్రామంలోని పశువుల యజమానులు వారి పశువులను విచ్చలవిడిగా రోడ్ల మీదకు వదలరాదని వాటి వలన ట్రాఫిక్ కు అంతరాయం కలిగి ప్రమాదాలు జరిగిన అట్టి యజమానుల పై పోలీస్ వారిచే చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని,శింగనమల మండల కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య సబ్ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు, చట్టాన్ని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రకృతి వైద్యమే పరమ ఔషధం : డాక్టర్ గాయత్రి

**విశాలాంధ్ర-ఉరవకొండ :** ప్రకృతి వైద్యమే పరమ ఔషధం అని బెంగళూరుకు చెందిన బ్యాచిలర్ ఆఫ్ న్యూరోపతి, యోగసైన్స్ డాక్టర్ గాయత్రి తెలిపారు. సోమవారం జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవాన్ని ఉరవకొండలో షిరిడి సాయి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ ఆఫ్ యోగ ఉరవకొండ (ఆయుర్) సంస్థ ప్రతినిధుల నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేచురోపతి పై ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తాటికొండ వెంకట్ పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంగా తీర్చిదిద్దాలి

**విశాలాంధ్ర - అనంతపురం రూరల్ :** అనంతపురం నగరపాలక సంస్థను, కార్యాలయ చుట్టు పక్క పరిసరాలను ఆహ్లాదకరమైన వాతావరణంగా తీర్చిదిద్దాలని అనంతపురం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా దాదా గాంధీ అన్నారు. సోమవారం అనంతపురం మున్సిపల్ కార్యాలయంలోని ఉన్నాతాధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది రూపాయలకు విలువచేసే వాహనాలు తుప్పు పట్టిపోతున్నాయి. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన నాలుగు వాహనాలు, ఇదే విధంగా పెద్ద వాహనం, అంబులెన్స్ ఇవన్నీ పనికి వస్తాయా రావా అన్నది తేల్చి, సంవత్సరాల తరబడి పెట్టకుండా వాటిని చక్కదిద్దాల్సిన అవసరం ఉందని అన్నారు. విగ్రహాల ఏర్పాటు విషయంలో సాంప్రదాయాన్ని పాటించాల్సిన అవసరం ఉంది. గతంలో ఎవరైతే విగ్రహాన్ని ప్రారంభించారో ఆ కమిటీలను గౌరవించాలి. వారి పేరుతో శిలాఫలకాలను ఏర్పాటు చేసి విగ్రహాలను గతంలో ఎక్కడైతే ఏర్పాటు చేశారో అక్కడే ఏర్పాటు చేయడం సబబు. కాబట్టి సాంప్రదాయ గౌరవాలను పాటించాలన్నారు.

## క్లౌడ్ కంప్యూటింగ్‌తో సమాచార విప్లవం

**విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ:** క్లౌడ్ కంప్యూటింగ్ తో సమాచార విప్లవం ప్రగతిని సాధిస్తూ అవరోధాలను అధిగమిస్తూ ఉన్నామని ఏ. ప్రియదర్శిని, టీం లీడ్,సి.ఐ.సి ప్రైవేట్ లిమిటెడ్,చెన్నై పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ కళాశాల లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం రియల్ టైం సొల్యూషన్ త్రు ఐ ఓ టి, ఏ ఐ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మన టెక్నాలజీ లో ఐఓటీ, ఏఐ అండ్ క్లౌడ్ కంప్యూటింగ్ రంగం లో పరిశోధనలు, ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని అన్నారు. స్మార్ట్ సిటీలు,హెల్త్‌కేర్,ఇండస్ట్రియల్ ఆటోమేషన్‌తో సహా వివిధ డొమైన్‌లలో వినూత్న, నిజ-సమయ పరిష్కారాలను అందించడానికి ఈ సాంకేతికతలు ఎలా ఏకీకృతం అవుతాయనే దానిపై సమగ్ర అవగాహనను అందించారు. విద్యార్థులు తాజా పరిశ్రమ పోకడలు మరియు అవకాశాలపై అవగాహన పెచుకోవాలని, ముక్యంగా విలువైన సమాచారాన్ని ఎలా పొందాలనే విషయాన్నీ మరియు భవిష్యత్తు కెరీర్ మార్గాలను వివరించారు.

సదస్సులు లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. సుధాకర్ , కో ఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

**విశాలాంధ్ర - తాడిపత్రి :** స్థానిక గ్రంథాలయంలో సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రంథాలయాధికారి రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. మొదటగా కనకదాసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు జి.ఆదినారాయణ స్వామి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వొకేషనల్ లెక్చరర్ కె.నాగరాజు హిస్టరీ లెక్చరర్ ఎస్. రామాంజనేయులు రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్ వీరారెడ్డి పాల్గొని కనకదాసు ప్రముఖ కవిగా, సంఘసంస్కర్తగా, వారు సమాజానికి చేసిన సేవ గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.